# ప్రెస్ నోట్

**మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు పౌర సరఫరాల శాఖ ల సమన్వయం తో**

## రేషన్ షాప్ ల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు బియ్యం సరఫరా - కండ్లకోయ గ్రామం 01.02.2019:

తెలంగాణా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం అమలుచేయబడుతుంది. రాష్ట్రంలో ఉన్న 149 ప్రాజెక్ట్ లలో 35700 అంగన్వాడి కేంద్రాలకులో 16.65 లక్షల లబ్దిదారులకు ఆరోగ్య లక్ష్మి సేవలు అందిచడం జరుగుతుంది.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ 7 నెలలనుండి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం, 16 గుడ్లు, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు భోజనం, గుడ్లు, మురుకులు మరియు గర్భిణిబాలింతలకు ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ఒకపూట గుడ్డు, పాలతో కూడిన సంపూర్ణభోజనం అంగన్వాడిలోఅందిస్తోంది.

### ప్రస్తుత సరుకుల సరఫరా విధానం:

ప్రస్తుతం బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, మురుకులు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయడం జరుగుతుంది.

### మొబైల్ ఆప్ ద్వారా గుడ్లు మరియు పాల సరఫరా:

అంగన్వాడీ కేంద్రాలలో లబ్దిదారులకు కావలసిన గుడ్లు మరియు పాలు ప్రత్యేకమైన మొబైల్ ఆప్ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ మొబైల్ ఆప్ ద్వారా ఆ నెలకు అవసరమైన గుడ్లు మరియు పాలు అంగన్ వాడీ టీచర్ మరియు హెల్పర్ వెలిముద్ర బయోమెట్రిక్ విధానం ద్వారా (ఆదార్ ఆధారంగా) సేకరించి సరుకులు అందించడం జరుగుతుంది. ఈ విధానం ద్వారా సరుకులు సకాలంలో సరిపడ అందించడానికి ఏర్పాటు చేయడం జరిగింది.

### ఫెబ్రవరి 1 వ తేది 2019 నుండి రేషన్ షాప్ల ద్వారా బియ్యం సరఫరా:

బియ్యం దగ్గర్లో ఉన్న చౌకధరల దుకాణం ద్వారా ఈ నెల నుండి అందించడం జరుగుతుంది. దీనికిగాను రాష్ట్రసంచాలకుల ఆఫీస్ నుండి అంగన్వాడీ కేంద్రాలకు అవసరం అయ్యే పరిమాణం కేంద్రాలవారిగా రేషన్ షాప్ లకు పంపడం జరుగుతుంది. అంగన్వాడీ టీచర్లు తమ దగ్గరలో ఉన్న రేషన్ షాప్ ద్వారా వారికి కేటాయించిన 12 సంఖ్యల రేషన్ షాప్ కార్డు ద్వారా అవసరమైన బియ్యం తీసుకోగలుగుతారు. ఈకార్యక్రమం ఫిబ్రవరి 1వతేదీ నుండి తెలంగాణ రాష్ట్రం అంతట ప్రారంభించబడుతుంది.

ఈ విధానం ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు కావలసిన బియ్యం నెల మొదటివారంలో సకాలంలో అందించడం, బియ్యం లోటు అంగన్వాడిసెంటర్లో లేకుండా చూడడం, గ్రామంలో వారికి సరుకులు అందుబాటు గురించి తెలవడమే గాక, దుర్వినియోగం జరగకుండా ఉండే అవకాశం ఉంటుంది.

బాలమృతం, పప్పు మరియు నూనె అంగన్వాడి సెంటర్లకు తమ ప్రాజెక్ట్ల గోడౌన్ నుండి అంగన్వాడీసెంటర్లకు ప్రతి నెల అందించడం జరుగుతుంది.